# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# దానియేలు మరియు సింహముల గుహ


**వ్రాసిన వారు**: Edward Hughes

**వివరించిన వారు**: Jonathan Hay

**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**దత్తత చేసుకున్న వారు**: Mary-Anne S.


**కథ** 34 **నుండ** 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు** Telugu

రాజైన దర్యావేషు తన రాజ్యమంతటిపైన అధిపతులుగా ఉండుటకై నూట ఇరువదిమంది  అధిపతులను నియమించి వారిపైన ముగ్గురిని ప్రధానులుగా నియమించాడు.
వారిలో దానియేలు ముఖ్యుడు.



1

రాజగు దర్యావేషు తన రాజ్యమంతటిపైన దానియేలును ముఖ్య అధిపతిగా నియమించుటకు ఉద్దేశించాడు.



2

మిగతా అధిపతులు దానియేలుపై అసూయను పెంచుకొని అతనిపై ఏదైన నేరము మోపుటకు ప్రయత్నించారు కాని దానియేలులో వారు ఏ లోపమును కనుగొనలేకపోయారు.



3

వారు ఎంత తీవ్రముగా ప్రయత్నించినను దానియేలులో వారు ఏ లోపమును కనుగొనలేకపోయారు. దానియేలు నమ్మకస్థుడై ఏ నేరమైనను తప్పయినను చేయక తన పనిని శక్తిలోపము లేకుండా సమర్ధముగా చేయుచువచ్చాడు.



4

వారు దానియేలులో ఏ లోపమును కనుగొనలేమని తెలిసికొని, దానియేలును ఇబ్బంది పెట్టుటకు దానియేలు అనుదినము తన దేవునికి చేయుచున్న ప్రార్ధనను తమకు అవకాశంగా మలుచుకొనుటకు ఆలోచించారు.



5

కుయుక్తితో దానియేలు శత్రువులు రాజు చేత ఒక శాసనమును పుట్టించి రాజునకు తెలియకుండానే దానిపై రాజుచేత సంతకమునుకూడా చేయించారు.




6

ఆ శాసనమేమనగా ప్రజలందరూ రాజునకు మాత్రమే ప్రార్ధన చేయాలి లేనిచో రాజాజ్ఞను ధిక్కరించి వారందరూ సింహముల గుహలో పడద్రోయబడుతారు.




7

రాజైన దర్యావేషు నూతన శాసనమును చేయుట.



8


ఈ సంగతి తనకు తెలిసినప్పటికీ, దానియేలు యధాప్రకారముగా తన యింటికి వెళ్ళి గది కిటికీలు తెరచి దేవునికి ప్రార్థించాడు.
9
అప్పుడు ఆ మనుష్యులందరూ గుంపుగా వచ్చి దానియేలుపై రాజుకు ఫిర్యాదు చేశారు.
10
రాజు దానియేలును రక్షించుటకు ప్రయత్నించినను కాపాడలేకపోయాడు. శాసనము ప్రకారం దానియేలును సింహపుగుహలో పడద్రోయుటకు రాజు ఆజ్ఞాపించాడు.
11
బంట్రౌతులు దానియేలును పట్టుకొనిపోయి సింహముల గుహలో పడద్రోశారు. అప్పుడు రాజు దానియేలుతో "నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించును" అని అన్నాడు.
12
ఆ రాత్రియంతయు రాజుకు నిద్ర పట్టలేదు. మరుసటి ఉదయమునే రాజు సింహపుగుహ యొద్దకు వెళ్ళాడు.
13
గుహ దగ్గరకు రాగానే రాజు దుఃఖస్వరముతో దానియేలును పిలిచి "నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా?" అని అతనిని అడిగాడు. ఇప్పుడు దానియేలు ఇవ్వబోయే ప్రత్యుత్తరమును బహుశా రాజు ఊహించిఉండడు.
14













దానియేలు మరియు సింహముల గుహ

ఈ కథను మనము బైబిలులో

దానియేలు **6**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!